# ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి: జిల్లా ఎన్నికల అధికారి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త:** ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికలఅధికారి జి. రవినాయక్ ఆదేశించారు. పిఒ, ఎపిఒలకు రెండు రోజులపాటు ఇస్తున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి పిఒ, ఎపిఒలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పిఒ, ఎపిఒలతో మాట్లాడారు. ఈవిడత ఎన్నికలలో పిఒ, ఎపిఒలుగా విధులకు నియమించబడిన వారు ఇదివరకే పిఒ, ఎపిఒలుగా విధులు నిర్వహించినప్పటికి మరోసారి శిక్షణఇవ్వడం జరుగుతుందని, ఈశిక్షణ పునశ్చరణలా ఉపయోగపడతాయన్నారు. ఎన్నికల నిర్వహణను ఎప్పటికప్పుడు కొత్తగా తీసుకోవాలని, అంతేకాక ఎన్నికల కమిషన్ నుండి ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను తెలుసుకునేందుకు శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేశారు. ఓటరు ఓటు వేసేందుకు ఎన్నికలకమిషన్ జారీచేసిన 12 రకాల గుర్తింపు కార్డులు, ఓటరు స్లిప్‌ల ఆవశ్యకత, టెండర్, ఛాలెంజ్, ప్రాక్సీ ఓట్లు, తదితర అంశాలపై సందేహాలు నివృత్తి చేశారు. పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద తీసుకునే మెటీరియల్, పూరించాల్సిన ఫారాలు, సంతకాలు అన్నింటి పట్ల ముందే అవగాహన కలిగి ఉండి అన్నింటిపై సంతకాలు చేసి సమర్పించాలని, ఆయా ఫారాలలోని ఖాళీలన్నింటిని జాగ్రత్తగా పూరించాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనలు, హాండ్‌బుక్ హార్డ్ కాపీతోపాటు, సాఫ్ట్‌కాపీ ఇస్తామని, పిఒ, ఎపిఒలకు 2వ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ట్రైనింగ్ నోడల్ అధికారి డిఈఓ ఎ. రవిందర్, జిల్లా సంక్షేమ అధికారి రవింద్రనాథ్, డిప్యూటి సీఈఓ మున్ని, ఎంఈఓ జయశ్రీ, దేవరకద్ర తహసిల్దార్ ఆంజనేయగౌడ్, హన్వాడ తహసిల్దార్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి జి. రవినాయక్



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రజల్లో అత్మవిశ్వాసం నింపేందుకే పోలీస్ కవాత్:ఎస్‌పి



**వనపర్తి క్రైం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ప్రజల్లో ఆత్మవిశ్వాసం కల్పించేందుకే పోలీస్ కవత్ నిర్వ హిస్తున్నామని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి తెలిపారు. శుక్రవారం పట్టణంలో పోలీస్, కేంద్ర బలగాలతో కవత్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, పేర్కొన్నారు. సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వహిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్పోస్టులలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి, కేంద్ర సాయుధ మధుసూధన్, సిఐలు మహేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, సిఐలు మహేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, రత్నం, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఎస్సై యుగంధర్ రెడ్డి, జయన్న, జలంధర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, వినోద్, సురేందర్, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో కాంగ్రెస్‌కు బీటలు..

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో కారెక్కిన మాజీ ఎంపీటీపీ దామోదర చారి
- మల్లారెడ్డిపల్లి, జగబోయిన్‌పల్లి నుంచి భారీగా చేరికలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** కారు జోరుమీదున్నది. ఇప్పటికే ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూముందుకుసాగుతున్నారు. ప్రచారంలో భాగంగా పార్టీలో నిరంతరంగా వందలాదిగా చేరుతున్నారు. నవాబుపేట మండలం కొండాపూర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ దామోదరచారి శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో కారెక్కారు. కాంగ్రెస్ పార్టీలో గత పదేండ్లుగా ఉంటూ మండలంలోని సీనియర్ నాయకుడిగా దామోదరచారి పార్టీలో చేరడంతో బీఆర్ఎస్‌కు మరింత బలం చేకూరినట్లు అయింది. ఆయనతోపాటు మల్లారెడ్డిపల్లికి చెందిన 50మందికిపైగా యువకులు జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇదిలా ఉండగా ఊర్కొండ మండలం జగబోయిన్‌పల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటి సర్పంచ్ దేవరాజ్, ముఖ్యనాయకులు రవి, శ్రీశైలంతోపాటు 10మంది నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. గతంలో కనీసం తాగునీళ్లకు కూడా నానా ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా లేదన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, అందుకే కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నవాబుపేట, ఊర్కొండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోండి:కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోయిల్‌కొండ మండలం మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్‌తో కలిసి నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యవేక్షించిన సందర్భంలో ప్రజలను కోరారు. నారాయణపేట జిల్లాలో మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు సంబంధించిన మండలంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన మణికొండ 43,44, 45,46 కేశవాపూర్ 39,40 గార్లపాడు 47,48, మల్కాపూర్ 34,35,36,37, సూరారం 4,5, మల్లాపూర్ 3, కొత్లాబాద్ 1,2, ఎల్లారెడ్డిపల్లి 10, పోలింగ్ కేంద్రాలలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఎస్పీకి ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో వెబ్‌కాస్టింగ్, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సమస్యను సృష్టించే వాళ్లు ఉంటే వారితో మాట్లాడి ఎన్నిక సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బైండోవర్ చేయాలని సూచించారు. కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు అక్టోబరు 31 వరకు అవకాశం ఉందని అర్హతలు ఉండి ఓటరు జాబితాలో పేరులేని వారు తమ ప్రాంతానికి చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద మాన్యువల్‌గా లేదా ఇసిఎల్.జిఓవి.ఇన్ లేదా ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న బిఎల్ఓలతో ఇప్పటివరకు గ్రామంలో కొత్త ఓటర్ల వివరాలు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, పెళ్లి చేసుకుని వెళ్లిన వారి వివరాలు సేకరించి అక్కడికి వారి ఓటును మార్చుకునేలా సూచించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాంచందర్, తహసిల్దార్ భరత్‌గౌడ్, ఎంపిడిఓ జయరాం, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ నిఘా..!

- జిల్లాను జల్లెడ పడుతున్న పోలీస్ యంత్రాంగం
- రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే తిప్పలే..
- తప్పనిసరిగా ఆధారాలు ఉండాల్సిందే..
- ఇప్పటి వరకు జిల్లాలో 78 కేసులు నమోదు..
- రూ.2.76కోట్ల నగదు స్వాధీనం..
- ఆధారాలు చూపిస్తే విడుదల చేస్తాం : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి రవినాయక్





తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలో పోలీస్ యంత్రాంగం నిఘా పెరిగింది. నగదు, ఆభరణాలు సరైన ఆధారాలు లేకుండా ఒక చోట నుంచి మరో చోటుకు తీసుకెళ్తుంటే ఆధారాలు తప్పని సరి ఉండాలని చెబుతున్నారు. ఈక్రమంలో ఇప్పటికే పలుచోట్ల తనిఖీలు చేపట్టి నగదుతోపాటు ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే తప్పనిసరిగా డబ్బులు గాని ఆభరణాలను కాని వెంట తీసుకెళ్లాల్సి వస్తే ఆధారాలు చూపించి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

**ఇప్పటికే 78 కేసులు..** మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్‌యంత్రాంగం తనిఖీలను ముమ్మరం చేసింది. జిల్లా బార్డర్ల వద్ద ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటుచేశారు. అయితే ఇప్పటికే జిల్లాలో 78కేసులు నమోదుచేసి రూ.రెండు కోట్ల 76లక్షల 44వేల 665 స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నిల అధికారి కలెక్టర్ జి రవినాయక్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఇందులో 74కేసులకు సంబంధించి 2కోట్ల 59లక్షల 64వేల395 రూపాయలను నగదు స్వాధీనం చేసుకున్నారు. 4ఆభరణాల కేసులకు సంబంధించి కోటీ 68లక్షల 260 రూపాయల విలువైన ఆభరణాలకు స్వాధీనపర్చుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 64 కేసులకు సంబంధించి 2కోట్ల 36లక్షల 4655 రూపాయలల నగదును విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అదేవిధంగా నాలుగు ఆభరణాల కేసుకు సంబంధించి 16లక్షల80వేల260 రూపాయల విలువచేసే ఆభరణాలకు విడుదలచేశారు. మొత్తం 78కేసులకుగానూ 68కేసులు విడుదల చేయగా వాటివిలువ రెండుకోట్ల 52లక్షల 84వేల 915గా జిల్లా ఎన్నికల బృందం వెల్లడించింది. 23లక్షల 59వేల740 రూపాయలకు సంబంధించిన 10కేసులు వివిధ దశలో విచారణలో ఉన్నాయి. అయితే ఇటీవల జడ్చర్ల పోలీస్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 9లక్షల 76వేల నగదును స్వాధీనపర్చుకున్నారు. రెవెన్యు అధికారుల ద్వారా జిల్లా యంత్రాంగానికి అప్పజెప్పిన సంగతి తెలిసిందే.

**సరైన ఆధారాలు చూపించాలి..** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నగదు ఎక్కువ మొత్తంలో తరలించేందుకు వీలులేదు. రూ.50 వేలకు మించి ఒకవేళ ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే తప్పనిసరి వాటికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. ఏదైనా హాస్పిటల్ ఇతర ఎమర్జెన్సీ అవసరాలకు తీసుకెళ్లాల్సివస్తే అందుకు సంబంధించి ఆధారాలు చూపిస్తే వెంటనే విడుదల చేస్తున్నాం. కానీ తప్పనిసరి ఎక్కడికైనా నగదుకాని, ఆభరణాలు కానీ తరలించాల్సి వస్తే వాటికి సంబంధించి ఆధారాలు తప్పనిసరి చూయించి అధికారులకు సహకరించాలి. ఇప్పటి 78కేసులు నమోదు చేయగా 68కేసులకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించడంతో నగదు, ఆభరణాలు విడుదల చేశాం. ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలి. **– జి రవినాయక్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, మహబూబ్నగర్**

# కాంగ్రెస్ పాలనలో కటిక చీకట్లు..!

- రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది
- అన్నదాత బాగుంటే ఓర్వలేక విషం కక్కుతున్న కాంగ్రెస్
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగిన మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో కర్నాటకలో కటిక చీకట్లు అలుముకున్నాయని కాంగ్రెస్‌ను గెలిపించి తాము పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయిందని కన్నడ ప్రజలు లబోదిబోమంటున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అక్కడ రైతులకైతే పట్టుమని 5 గంటల కరెంటు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొన్నదని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్, మండల పరిధిలోని పోతన్‌పల్లి, మాచన్‌పల్లి, రామచంద్రపురం గ్రామాల్లో మంత్రి పర్యటించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే కర్నాటక పరిస్థితి మనకు దాపురిస్తుందనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి గ్రామ కూడళ్లలో కరెంటు కష్టాలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ సబ్ స్టేషన్లలో మొసళ్లను తెచ్చి వదిలి నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాంటి కష్టాలు మనకురాకుండా చేసిన సీఎం కెసిఆర్‌కు మరోసారి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు కరెంటుబిల్లులు కట్టలేదని మోటార్లు లాక్కుపోయేవారని ఇప్పుడు అలాంటి పరిస్థితే లేకుండా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ రూ. 200 పింఛన్**

రూ.2016 ఉన్న పింఛన్‌ను మేం రూ.5016 చేస్తున్నామని కానీ పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పింఛన్‌ను తిరిగి రూ.200లు చేస్తారని మంత్రి అన్నారు. ఒక్క పోతన్‌పల్లి గ్రామంలో ఇప్పటివరకు కేవలం ఆసరా పింఛన్ల కోసమే రూ. 7.61 కోట్లు అందజేశామని, 76 మందికి కళ్యాణలక్ష్మి ద్వారా సాయం అందించామన్నారు. 24 మంది రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రైతుభీమా అందించామన్నారు. ఒకప్పుడు వ్యవసాయం దండగ అనే పరిస్థితి ఉండేదని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మేం రైతులమని గర్వంగా చెప్పుకునేలా చేశామన్నారు. లక్ష రూపాయలు కూడా విలువ చేయని భూములు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరుకున్నాయన్నారు. కెసిఆర్ భరోసా పేరిట తాము ఇచ్చిన 15 హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రతి పేద మహిళలకు రూ. 3 వేల భృతి అందించి పేదలకు అండగా నిలుస్తామని అన్నారు. జనవరి నుంచి వంటగ్యాస్ రూ. 400లకే అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి సన్నబియ్యం ఇస్తామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో భాగంగా కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని త్వరలోనే కాలువలు తవ్వి సాగునీటిని అందిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతయ్య యాదవ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, ఎంపిపి సుధాశ్రీ, జడ్పీటిసి వెంకటేశ్వరమ్మ, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, సింగిల్‌విండో ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, నాయకులు రవిందర్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నారు.


ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్


ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

సిబ్బందికి నియోజకవర్గాల వారిగా ..

# ఎన్నికల విధుల కేటాయింపు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో 4 నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు 4546 మంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల పోలింగ్ సిబ్బందిని ఒకటవ ర్యాండమైజేషన్ ద్వారా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల వారిగా 817 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసీ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కార్యాలయంలో కలెక్టర్ ఉదయ్‌కుమార్ కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం రూపొందించి కేటాయించామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను, ఇతర పోలింగ్ సిబ్బంది ఎంపిక చేశామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకే కేటాయించిన ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 4546 మంది సిబ్బందిలో 3088 మంది పురుషులు, 1458 మంది మహిళ సిబ్బంది అసెంబ్లీ ఎన్నికల విధుల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల విధుల్లో పాల్గొనేవారి జిల్లా స్థాయిలో నిర్వహించిన శిక్షణ శిబిరాలకు హాజరైన ఎన్నికల సిబ్బంది ఇదివరకే ఫారం–12ను అందుకున్న సిబ్బంది తప్పనిసరిగా సంబంధిత మండల విద్యాధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు. ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ విధానం మారిన నిబంధన ప్రకారం నియోజకవర్గ స్థాయిశిక్షణలో పాల్గొనే సిబ్బందికి అందజేసి పోస్టల్‌బ్యాలెట్ ఓట్లను వేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్‌నరేష్, ఎన్ఐసీ మేనేజర్ హర్షద్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైస్ మిల్ ద్వారా ఎఫ్.సి.ఐ.కు ఇవ్వాల్సిన

# బియ్యాన్ని ఇవ్వని వారి పై చర్యలు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** రైస్ మిల్ ద్వారా ఎఫ్.సి.ఐ.కు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఒక్క క్వింటాలు సైతం ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ జిల్లాకలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. ఫుడ్ కార్పోరేషన్‌ఆఫ్ ఇండియాకు మిల్లింగ్‌చేసి ఇవ్వాల్సిన ఇప్పటి దాదాపు 56మిల్లులు ఒక్కగింజ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌కాన్ఫరెన్స్ హాల్లో అదనపుకలెక్టర్ ఎస్ తిరుపతిరావుతో కలిసి మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 158 రైస్ మి ఉండగా 2022,23 సంవత్సరంలో 171682 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు కేవలం 20 శాతం అంటే 34988 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ఎఫ్.సి.ఐ.కి ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రధానకార్యదర్శి కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తూ ఇచ్చిన లక్ష్యాన్ని నెల లోపల పూర్తిచేయాలనీ ఆదేశించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 56మిల్లులు వాళ్లకు కేటాయించిన లక్ష్యంలో ఒక్క క్వింటాలు సైతం ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే 10 రోజుల్లో ఒక్కో రైస్ మిల్ నుండి రోజుకు 6 ఎ.సి.కే లు ఎఫ్.సి.ఐకి అప్పగించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో మిల్లులు ఆడిస్తే రా రైస్ రోజుకు 2283 మెట్రిక్ టన్నులు, 580 మెట్రిక్ టన్నులు బాయిల్డ్ రైస్ ఇచ్చే సామర్థ్యం ఉందని తెలియజేశారు. అలాంటప్పుడు మిల్లింగ్ చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. స్పందించిన మిల్లర్ల అసోసియేషన్ నాయకులు ముందుగా 3 ఎ.సి.కే లు సివిల్ సప్లయ్‌కు అందించే విధంగా అనుమతించాలని కోరారు. అదేవిధంగా గోదాముల్లో సరైన ఖాళీ స్థలం లేకపోవడం సైతం ఆలస్యానికి కారణంగా చెప్పారు. గోదాముల విషయంలో సమస్య పరిష్కరించడం జరిగిందని ఇచ్చిన లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం మిల్లుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు డి.యం, సివిల్ సప్లయ్ కొండల్ రావు, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సెన్స్ లేని కాంగ్రెస్ పార్టీ..!

- రాజకీయాల కోసం రైతుబంధు వద్దంటున్న కాంగ్రెస్ పార్టీ
- మట్టిని నమ్ముకున్న రైతుల జీవితాలతో చెలగాటం ఆడతారా
- సుధీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్వాన్నస్థితికి దిగజారింది
- యాసంగిలో రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ
- రైతులు అధైర్య పడకుండా యదేచ్ఛగా సాగుచేసుకోండి
- మీడియా సమావేశంలో మంత్రి.నిరంజన్ రెడ్డి వ్యాఖ్యలు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి.నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** సుధీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పరిణతి లేదు..రాజకీయ అవలక్షణాలు వదిలించుకోవడం లేదని ..పార్టీ అధ్వాన్నస్థితికి చేరుకున్నదని..రాజకీయాల కోసం రైతుబంధు వద్దంటున్న కాంగ్రెస్ పార్టీ కామన్ సెన్స్ లేని పార్టీ అని వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యాసంగిలో రైతులకు రైతు బంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ ఎలా చెబుతుందని..రాజకీయాల కోసం మట్టిని నమ్ముకున్న రైతులజీవితాలతో చెలగాటం ఆడుతారా అని మంత్రి ప్రశ్నించారు ? ప్రజల అంశాల మీద ఎన్నికలు గెలవాలి కానీ, అడ్డుపుల్లలు వేసి లబ్ది పొందాలనుకోవడం రాజకీయం ఎలా అవుతుందని విమర్శించారు. రైతుబంధు ఎన్నికల కోసం కాదని..ఇప్పటివరకు 11 విడతలలో రూ.72,815 కోట్లు రైతుల ఖాతాలలో జమచేశామని..ఎవరెన్ని కుట్రలు చేసిన ఈ యాసంగి పంటకు కూడా రైతుబంధు అందజేస్తున్నామని. రైతులెవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. తెలంగాణలో 92.5 శాతం భూమి సన్న చిన్నాకారు రైతుల చేతుల్లోనే ఉన్నదని..ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఏడు వేల కొనుగోలు కేంద్రాలు గ్రామాల్లో పెట్టి రైతులకు రవాణా ఖర్చు లేకుండా తెలంగాణ ప్రభుత్వం కల్లాల వద్ద వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని, వానాకాలం వరి ధాన్యం కూడా కొనవద్దని కాంగ్రెస్ పార్టీ చెప్పదలుచుకున్నదా ? దమ్ముంటే స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యాక కొత్త పథకాలు, కొత్త ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉండవని, అప్పటికే నడుస్తున్న పథకాలకు వర్తించదని ఎన్నికల కమీషన్ స్పష్టంగా నిబంధనల్లో పేర్కొన్నాదని స్పష్టం చేశారు. రైతుబంధు వద్దని కాంగ్రెస్ పార్టీ రాసిన లేఖను తెలంగాణ రైతాంగ అర్థం చేసుకోవాలని..కాంగ్రెస్ నేత ఒకరు మూడు గంటల కరంటు చాలు అంటారు ? మరొకరు రైతులు రైతుబంధు డబ్బులు దుబారా చేస్తున్నారని మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. కార్ణటకలో ఎన్నికల హామీలు నెరవేర్చలేక ఐదు గంటలకన్నా ఎక్కువ కరంటు ఇవ్వలేమని అక్కడ కరంటు మంత్రి తేల్చిచెప్పారని. కర్ణాటక రైతులు తెలంగాణకు వచ్చి కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని. కాంగ్రెస్ పార్టీకి మీరు మోసపోవద్దని తెలంగాణకు వచ్చి చెప్పి పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మీరు మోసపోవద్దని తెలంగాణకు వచ్చి చెప్పి పోతున్నారని అన్నారు.

రైతు బంధు పథకాన్ని అంతర్జాతీయ సంస్థ యూఎన్ఓలోని ఎఫ్ఎఓ విభాగం ప్రపంచవ్యాప్తంగా అమలువుతున్న అత్యుత్తమ పథకాల్లో రైతుబంధు వద్దని కాంగ్రెస్ రాసిన లేఖతోనే వారి అక్కసును బయటపెట్టిందని, తెలంగాణ రైతాంగం బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని మండిపడ్డారు. అబద్దాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని..హుజూరాబాద్ ఎన్నికలకు ముందే దళితబంధు మొదలు పెట్టామని..దానిని కూడా వద్దని కాంగ్రెస్ చెబుతున్నద్దని విమర్శించారు. అణగారిన వర్గాలకు అండగా నిలవాలని తెలంగాణ ప్రభుత్వం దళిత బంధు మొదలు పెట్టిందని..దశలవారీగా అందరికీ ఉండగా నిలవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఎస్సీ నిలవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంత మంది దళితుల జీవితాల్లో మార్పులు తెచ్చారో వెల్లడించాలని ప్రశ్నించారు. కరోనా విపత్తులోనూ తెలంగాణలో ప్రత్యేక మార్గదర్శకాలతో వ్యవసాయ రంగానికి మినహాయింపు ఇచ్చామని..కొనుగోలు కేంద్రాలు పెట్టి జాగ్రత్తలు వహించి ధాన్యం సేకరించామన్నారు. ఎవరు ఎన్ని ఆటంకాలు కల్పించినా మిగిలిపోయిన రుణమాఫీ పూర్తి చేస్తామని, యాసంగి పంటకు రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేస్తామని...రైతులు ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పేర్కొన్నారు.

**అభివృద్ధిని బిఆర్ఎస్ లో చేరాను..నాగం తిరుపతి రెడ్డి**

20 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి తీవ్ర సంక్షోభంలో ఉన్నదని..తెలంగాణలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి సీఎం కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిల నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరానని నాగం తిరుపతి రెడ్డి వ్యాఖ్యనించారు. ఈ సందర్భంగా ప్రతి ఎకరాకు నీళ్లు వస్తున్నాయని. అందుకే నిరంజన్‌రెడ్డిని నీళ్ల నిరంజన్‌రెడ్డి అంటారన్నారు. ఎండాకాలంలో కూడా కాల్వలో నీళ్లను చూస్తుంటే చాలా ఆనందంగా ఉన్నదని, రైతుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అంటే తెలియని పరిస్థితి నెలకొందని, ఒక్కసారి ఒక్కసారి అంటూ కాంగ్రెస్ నుండి మూడు సార్లు పోటీ చేస్తున్నారని..మూడు నెలల క్రితం వచ్చిన వారు టికెట్ నాకే వస్తుందని అని చెబుతున్నారని నాగం తిరుపతి రెడ్డి ఎద్దేవా చేశారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరిన హైకోర్టు న్యాయవాది**

హైకోర్టు న్యాయవాది రాధ, జగత్ పల్లి విష్ణు ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ మంత్రి కండువాలు పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, నాగం తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు కంచె రవి, పుట్టపాకుల మహేష్, నాగన్న యాదవ్, కురుమూర్తి యాదవ్, ప్రమోద్ కుమార్ రెడ్డి, కోళ్ల వెంకటేష్, జహంగీర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం



**బిజినేపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** కెసిఆర్ పాలనలో ఉంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పాలెం గ్రామంలో శుక్రవారం ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ మాటాడుతూ కాంగ్రెస్ అంటేనే మాటలు, మూటలు, ముఠాలు, మంటలు, గ్రూపులుఅని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ధరణి వద్దు అనడం అంటే పటేల్, పట్వారీ వ్యవస్థను తెలంగాణలో మరోసారి తెచ్చినట్లేనని ఆయన హెచ్చరించారు. ఈ సారి తెలంగాణ ద్రోహులకు, తెలం గాణ కోసం గడ్డి పోచల్లా పదవి త్యాగాలు చేసిన వారికి మధ్య ఈసారి పోటీ జరుగుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగరాజు, రవిందర్‌రెడ్డి, జగదీష్, శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు..!!



**భూత్పూర్, అక్టోబర్ 27, ప్రభాత వార్త:** భూత్పూర్ మండలం తాటిపర్తికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమైన అన్నాసాగర్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ చేపడుతున్న పథకాల వల్ల తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెల్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వీరికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ సత్తూర్‌బస్వ రాజ్‌గౌడ్, సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు పార్టీనాయకులు ఆకులరాములు, త్తూర్ అశోక్‌గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మిట్ల పర్వతాలు, ఉపసర్పంచి అండాలు కేశవులు, నాల్గొవార్డు సభ్యుడు గుండుమల్ల తిరుపతయ్య, ఎండి అలీంతో పాటు మరికొంత మంది నాయకులు పాల్గొన్నారు.

## భూత్పూర్ పదోవార్డులో మున్సిపల్ చైర్మన్ విస్తృత ప్రచారం..!!



**భూత్పూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డులో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. రాబోయే ఎన్నికల్లో పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ సర్కార్ పేదల సంక్షేమాన్ని కోరే ప్రభుత్వమని, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పదో వార్డులో చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం రాములు, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, మైనార్టీ నాయకుడు ఎండి యాసిన్, డీలర్ గడ్డం నర్సింహులు, మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి పోటీ..



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి రాములు, కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి రాములు మాట్లాడుతూ, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య యాదవ్, రామన్ గౌడ్, మోహన్ యాదవ్ పేర్లు పంపామని చెప్పారు.

**రావుల పార్టీని వీడిన నష్టం లేదు..** మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు పొందారని, ఆయన పార్టీని వీడిన తెలుగుదేశం పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. వనపర్తి వనపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఉన్నదని ప్రజలు తమ వెంట ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో గణపురం పెద్దమందడి గోపాల్పేట తెలుగుదేశం పార్టీ నాయకులు రాజారెడ్డి రాజవర్ధన్ రెడ్డి బండారు రవి కే రాజు, హొటలఖ బలరాం, గోపాలకృష్ణ, గణపురం ఉపసర్పంచ్ బండారు రవి పాల్గొన్నారు.

## మీడియా సెల్ ఇన్‌ఛార్జ్‌గా నందిమల్ల అశోక్



**వనపర్తి క్రైం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గ మీడియా సెల్ ఇన్‌ఛార్జ్‌గా శుక్రవారం నందిమల్ల అశోక్‌కుమార్‌ను మంత్రి నిరంజన్ రెడ్డి నియమించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీలో చేరిన వెంటనే గౌరవంతో ఉన్నతపదవి ఇచ్చిన నాయకులు మంత్రి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి గెలుపు కోసం కృషిచేస్తానన్నారు. సీఎం కెసిఆర్ పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపిందన్నారు. నిరంజన్ రెడ్డి సంకల్పబలం, అవిరళకృషితో వనపర్తి స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోవడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజల్లో నూతన ఉత్సాహం ఉప్పొంగిందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలందరి మన్ననలు సీఎం కేసీఆర్ పొందారన్నారు. ప్రజల సంతృప్తికి మించి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పర్చిన సీఎం కేసీఆర్ నాయకత్వాని బలపరచి సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్‌కు ఓటు వేయకండి..

### బిజెపి లీగల్ సెల్ అడ్వైజర్ నందు నామాజీ



**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** జిల్లాలో భారత రాష్ట్ర సమితిపార్టీకి ప్రజలు ఓటువేయకుండా ఉండాలని భారతీయ జనతాపార్టీ నందునామాజీ, బిజెపి లీగల్అడ్వైజర్ ఒకప్రకటనలో తెలిపారు. నారాయణపేటలో గతంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని స్థానికత లేనటువంటి వ్యక్తికి ఓటువేసి వృథా కాకండని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా డబుల్ బెడ్‌రూం ఇల్లు ఉన్నాయా ఉచిత కరెంటు వస్తుందా అని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఎక్కడో రైచూర్‌లో ఉండే ఎమ్మెల్యేను ఈ ఎన్నికల్లో ఓడించాలని అదేవిధంగా ప్రజలకు అవసరమై ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని దేశంలో అవినీతి రహిత పాలన కావాలంటే అది బిజెపి పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. నారాయణపేట టౌన్‌లో ఎప్పుడు కనబడని వారు కూడా ప్రచారంలో పాల్గొంటుంటే వారిని చూస్తే వింతగా అనిపిస్తుందని అక్కడక్కడ ఎవరి అనుమతి లేకుండా వారి గోడలపై ఫ్లెక్సీలు, బొమ్మలు, వాల్ పోస్టర్లు వేస్తున్నారని మీ అనుమతి లేకుండా వారు వేసినట్లయితే లీగల్‌గా వారిపై ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయండని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది పథకాలు పేద ప్రజలకు అందిస్తాం

### ఇటిక్యాల, సాతర్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించిన అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

**ఇటిక్యాల, అక్టోబరు27 ప్రభాతవార్త :** వచ్చేనెల నవంబరు30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అందించి ఆదుకుంటుందని అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం ఇటిక్యాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇంటింటి ప్రచారం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుస్తూ కెసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోక, ఉద్యోగాలు లేక రైతులకు సాగునీరు దొరకక అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు గురైందని తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే ఎంతో అభివృద్ధి జరుగుతుందని వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు వారికి గ్రామంలో బ్రహ్మరథం పట్టి ప్రచారం కొనసాగించారు. అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ప్రారంభంతో నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంపత కుమార్‌ను పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం సాతర్ల గ్రామానికి చేరుకోగా ప్రజలు సంపత్‌కుమార్‌కు స్వాగతం పలికి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వచ్చేనెల 30న జరిగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, నాయకులు పోతురాజు సోమనాద్రి, మెడికల్ మద్దిలేటి, రుక్మానందరెడ్డి, జైపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజ్‌కుమార్, భాస్కర్, సంపత్, శేఖర్, ఎంపిటిసి రాముడు, గ్రామాల కార్యకర్తలు, గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పేద ప్రజలకు గొప్పవరం..!

**బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు కరెంటు గురించి మాట్లాడే దమ్ముందా**

**కాంగ్రెస్ వచ్చేది లేదు ఏ గ్యారంటీ ఇచ్చేది లేదు**

**కారుకు జోష్ తగ్గదు బికెఎంఆర్ గెలుపు ఆగదు**

**ధరూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దపాడు, భీంపురం, యమునోనిపల్లి, రేవులపల్లి, చింతరేవుల, నర్సందొడ్డి, వామనపల్లి, జీరబండ, గుడ్డెందొడ్డి, గార్లపాడు, ఖమ్మంపాడు, ఉప్పేరు, ద్యాగదొడ్డి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అధినేత సీఎం కెసిఆర్ బలపరిచిన గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో వివరిస్తూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో, ఏ రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథాలు అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. కనుమరుగవుతున్న కులవృత్తులకు ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెసోళ్లు కల్లబొల్లి మాటలు చెబుతారు. బిజెపి పార్టీ బూటకపు మాటలు చెబుతుంది. వారితో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన ఇచ్చారు. చరిత్రలోనే నిలిచిపోయే విధంగా గద్వాల నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని, సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టారని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను గడప గడపకు వెళ్లి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వలస వాదులు ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారో స్థానిక నాయకుడు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మీ మధ్యన తిరిగే నాయకుణ్ణి గెలిపించుకుంటారో ప్రజలే ఆలోచించుకోవాలని కోరారు. గద్వాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం టిఆర్ఎస్ పార్టీ అధినేత ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో మరోసారి కారు గుర్తుపై ఓటువేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు ఈశ్వరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు విజయభాస్కర్‌రెడ్డి, రామకృష్ణనాయుడు, శిల్ప ప్రభాకర్‌గౌడ్, ఎంపిటిసిలు, కో ఆప్షన్ మెంబర్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నర్సింహులు, జిల్లా ఉపసర్పంచ్ రంజిత్, అధ్యక్షుడు, బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, డిఆర్ శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, విజయరెడ్డి, రాజారెడ్డి, కురవ శ్రీను, వెంకటేష్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, మోనేష్, మారోజు, రామన్న, భగీరథ వంశీ, హనుమంతురెడ్డి, రామ్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌విఆర్ రాజు, మునిరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు జాంపల్లి భరతసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



పజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

# చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి:జిల్లా ఎస్‌పి

**అమరచింత, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న ఉన్నందున జిల్లా సరిహద్దులలో చెక్పోస్టులు ఏర్పాటుచేశామని చెక్‌పోస్ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లాఎస్పీ రక్షిత కె మూర్తి అన్నారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నాగల్‌కడుమూర్ గ్రామశివారులో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును పరిశీలించారు. అలాగే చెక్పోస్టు దగ్గర వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, రక్షిత కె మూర్తి మాట్లాడుతూ, చెక్పోస్టుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికె నిర్వహించి వాహనాల నెంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి నారాయణపేట, గద్వాల్, వనపర్తి, కొత్తకోట, పెబ్బేర్ హైవే పై చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని ఇంకా ఎన్నికల ముంద జూరాల, కొల్లాపూర్, విపనగండ్ల, చిన్నంబావి, దగ్గర ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎనబైలక్షల 39000 పట్టుకున్నామని, 2023 లో జరగబోయే ఎన్నికల తనిఖీల్లో భాగంగా 93 లక్షల, 35 లక్షల విలువైన వెండిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే అమరచింత పట్టణంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, డిఎంఆర్ పాఠశాల, బాలికల ఉన్నంత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, విద్యుత్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల సమయంలో ప్రజలు, వ్యాపారస్తులు డబ్బు, బంగారం, వెండి విలువైన వస్తువులను తీసుకెళ్లరాదని ఎస్పీ వెంట ఆత్మకూరు సిఐ కె ఎస్ రత్నం, అమరచింత ఎస్సై, జగన్మోహన్ అధికారులు ఉన్నారు.



కడుమూరు చెక్పోస్ట్ దగ్గర వాహనం తనిక నిర్వహిస్తున్న ఎస్పీ



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

# బిసి సమాజ్ విజయం గద్వాల నుంచే మొదలు..

### బిసి సమాజ్ పాలమూరు ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 27 ప్రభాతవార్త :** జనాభా దామాషా ప్రకారం బిసిలకు రావాల్సిన వాటా కావాలని ఏ నియోజకవర్గం చట్ట సభల్లోకి వెళ్లే దిశగా అడుగులు వేయాలనే బిసి సమాజ్ ప్రధాన డిమాండ్‌లో మొదటి విజయం బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల నుంచే జరగడం హర్షించదగ్గ పరిణామమని జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్‌సాగర్ అన్నారు. ఈ రోజు బిసి సమాజ్ మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే స్థానాన్ని వదులుకొని పెద్ద మనసుతో బిసిలకు ఇవ్వడానికి సిద్ధపడ్డ మాజీ మంత్రి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సీటునే వదులుకోవడంతో పాటు బోయ వాల్మీకులకు మద్దతు ఇవ్వడం, వారి సామాజిక వర్గం నుంచే ఒకరిని చట్ట సభల్లోకి పంపేందుకు కృషిచేస్తానని చెప్పిన డికె అరుణకు బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నామన్నారు. గద్వాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణలోని ఏ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయో ఆ నియోజకవర్గంలో అక్కడ వారికే ఎమ్మెల్యే సీట్లను ఇచ్చి వారి గెలుపునకు సహకరించి బిసిల అభ్యున్నతికి పాటుపడాలని బిసి సమాజ్ డిమాండ్ చేస్తుందన్నారు. అన్ని జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు ఆలోచించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జనాభా దామాషా ప్రకారం బిసిలు అత్యధికం ఉన్నచోట ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలని అప్పుడే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బిసి సమాజ్ కో కన్వీనర్ సత్యం, పాలమూరు జిల్లా కో కన్వీనర్లు రాజేందర్‌గౌడ్, ఆర్.సత్యం, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎం. శ్రీనివాస్ సాగర్

# బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి..

### మణికొండలో ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

**కోయిల్‌కొండ, అక్టోబరు 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మణికొండ, పెరికివీడు, కేశవాపూర్, చందాపూర్, అయ్యావారపల్లి, అంకిళ్ల గ్రామాలలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడప తట్టి అభివృద్ధి చేసే పార్టీని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి చెందిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కోయిల్‌కొండ మండలాన్ని, మం డలంలోని గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామలను, మోసపూరిత మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు ఇస్తానని రైతులను నట్టేట ముంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సోదరుడు ఎస్.రవిందర్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ సర్పంచ్ బి.రవి, మణికొండ బిఆర్ఎస్ పార్టీ నేత గోరి సతీష్, పెరికివీడు సర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి, కేశవాపూర్ సర్పంచ్ బత్తుల మొగులయ్య, ఎంపిటిసి శ్రీధర్ కిశోర్, అంకిళ్ల సర్పంచ్ రజిత రవిందర్‌రెడ్డి, చందాపూర్ సర్పంచ్ కవితా బాల్‌చందర్, అయ్యావారిపల్లి సర్పంచ్ జయశ్రీ సురేష్, ఎంపిటిసి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..!

- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**దేవరకద్ర, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరి శంకరశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్ర నామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు. మహామంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

## ధరూర్ మండల బిజెపి పార్టీకి షాక్

### బిజెపి పార్టీ ధరూర్ మండల కో కన్వీనర్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**ధరూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** ధరూర్ మండల ఎన్నికల ప్రచారం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో ధరూర్ మండల బిజెపి కో కన్వీనర్ ర్యాలంపాడు జనార్ధన్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం..



**బిజినేపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** వసంతపూర్ గ్రామానికి చెందిన చెన్నూరు వెంకటయ్య గత రెండు రోజుల నుంచి కనబడడం లేదని కుటుంబీకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటయ్య కనిపించకపోవడంపై కుటుంబీకులు గ్రామంతో పాటు చుట్టుపక్కల వెతికిన ఎలాంటి సమాచారం లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఎవరికైనా కనిపిస్తే 8121254753, 9491237310 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం..

**బిజినేపల్లి, అక్టోబరు27 ప్రభాతవార్త :** మూలిగే నక్కపై తాటి కాయ పడ్డ చందంగా తయా రయింది రైతన్న పరిస్థితి. వడ్డెమాన్ గ్రామానికి చెందిన రైతు శాంతయ్యకు చెందిన కోతకోసిన ప్రత్తి ప్రమాదవశాత్తు శుక్రవారం దగ్ధమైంది. పత్తి పంట నుండి కోత కోసిన పత్తిని పొలం వద్ద ఉన్న పశువుల షెడ్డు వద్ద భద్రపరిచిన్లు తెలిపారు. ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లి చూసేసరికి కాలి బూడిదైన పత్తిని చూసి కన్నీరు మున్నీరై విలపించాడు. రైతు శాంతయ్యకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని తోటి రైతులు కోరారు.



## ఆరు గ్యారంటీలతో అధికారంలోకి..

**బిజినేపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలే అధికారంలోకి తీసుకొస్తాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్ అన్నారు. గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువవికాసం, చేయూత పథకాలతో పేదల జీవితాలకు వెలుగులు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో బిజినే పల్లి మండల అధ్యక్షుడు కూచుకుళ్ల సుహాసన్‌రెడ్డి, గంగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, వీరేందర్, శ్రీనివా సులు, రాజేందర్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు గురువారం రైతులు 9 కింటాళ్ల ఆముదాలను విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ. 5439 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ ధర పలికింది. అలాగే 703 కింటాళ్ల హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ధాన్యానికి అత్యధికంగా రూ. 2029 ధర పలికింది. అలాగే అలితక్కువగా రూ. 1844 ధర పలికింది. 53 కింటాళ్ల సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ. 2159 ధర పలికింది. అతితక్కువగా రూ. 2148 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- నామినేషన్ల ప్రక్రియను సీసీ కెమెరాల సమక్షంలో నిర్వహించాలి
- అభ్యర్థుల వ్యయ వివరాలను పక్కాగా సేకరించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సదర్భంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్‌కుమార్ నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్ర క్రియ ముగిసే వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పా టు పకడ్బందిగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలన్నారు. 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించవద్దని, నామినేషన్ల స్క్రూట్నీని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారనే సమాచారం అభ్యర్థులకు తెలియజేయాలని, అందుకు కావాల్సి న ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. నామినేషన్ల పూర్తి ప్రక్రియ సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫింగ్ ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియపై అధికారులకు పూర్తి స్థాయి అవగాహన ఉండాలని, అదే విధంగా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఎంకోర్ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల పూర్తి సమాచారాలతో నామినేషన్లు పొందుపర్చాలని సూచించారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు తెలియపర్చాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సభ్యులకు ఎవరికైన ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ముందస్తుగానే తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటి నుంచి అభ్యర్థుల వ్యవ సమాచరం ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతులు పొందాలని అభ్యర్థులకు ఈతెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్‌ను పకడ్బందిగా అమలు చేయాలని, ముందస్తు సమాచారాలు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొరపాట్లకు ఎలాంటి తావివ్వకుండా అవసరమైన వారికే ఫాం 12 డీని అందజేయాలన్నారు. సీనియర్ సీటిజన్స్ దివ్యాంగులు వారు పోలింగ్ కేంద్రాలకే వచ్చి ఓటు వినియోగిం చుకుంటామనే వారి తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లోని ఓటువవాఇ6ఇ ం యొ ను వినియోగించుకునేలా చూడాలన్నారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యాలను తప్పనిసరిగా కల్పంచేలా ఏర్పాట్లను పరిశీలించుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ద్వారా ఓటర్ చిట్టీలను అందజేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అందులో ముఖ్యంగా దివ్యాంగులు, మహిళా, యువ ఓటర్ల పోలింగ్ కేంద్రాలు ఉండాలన్నారు. అందుకు కావాల్సి న పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే.సీతారామారావు, నాగర్‌కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వెంకట్‌రెడ్డి, గోపిరామ్, జిల్లా స్థాయి ఎన్నికల నోడల్ అధికారులు నర్సి ంగ్‌రావు, ఉష, శ్రీనివాస్, బాబు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్లు జాకీర్ అలీ, చంద్రశేఖర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం!


బీజేపీ పార్టీలో చేరుతున్న పలువురు నాయకులు

**వెల్దండ, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం బీజేపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తల్లోజు ఆచారి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి ఆచారి పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రధానితో పాటు కేంద్ర మంత్రులతో మాట్లాడి జాతీయ రహదారులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశానని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ఆధరణ రోజు రోజుకు పెరుగుతుందని, కల్వకుర్తి నియోజకవర్గంలో ఆశీర్వదించి బీసీ బిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యపలై పోరాడి ప్రజల వెంటే ఉండి కల్వకుర్తి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్, మండల అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, నాయకులు మట్ట పరమేష్‌గౌడ్, జంగయ్య, శ్రీశైలంతో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఏవీఆర్ కాలనీ, తండావాసులు

-ఏవీఆర్ కాలనీ పెట్టి కాలనీకి ఏమి చేయలేదని జీఎంఆర్ విమర్శ


భట్టుపల్లి ఏవీఆర్ కాలనీలో జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న తండావాసులు

**భూత్పూర్, అక్టోబర్27, ప్రభాతవార్త:** డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో శుక్రవారం భూత్పూర్ మండలం భట్టుపల్లి ఏవీఆర్ కాలనీకి చెందిన పలువురు తండావాసులు కాంగ్రెస్‌లో చేరినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద ముంపునకు గురైన తమ తండాను ఎల్కిచర్లకు సమీపంలో నాగర్‌కర్నూల్ రోడ్‌లో ఏవీఆర్ కాలనీ పేరిట ఏర్పాటు చేసుకుంటే ఇంత వరకు కాలనీకి ఏమి చేయలేకపోయారని తండావాసులు తమ గోడును కాంగ్రెస్ ముందు వెల్లబోసుకున్నారని తెలిపారు. తమకేదో ప్రయోజనం చేస్తారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి(ఏవీఆర్) పేరిట కాలనీని ఏర్పాటు చేసుకుంటే ఏం ప్రయోజనం లేకపోయిందని వారు వాపోయారని కేసీరెడ్డి తెలిపారు. విసిగి వేసారి బీఆర్ఎస్ నుంచి వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారని కేసిరెడ్డి పేర్కొన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమతలేని నిరుపేదలకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రు.5లక్షలు మంజురు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్న కాలనీ వారిలో రాములు నాయక్, తారు నాయక్, ఫకీరా నాయక్‌తో పాటు పలువురు గిరిజన యువకులు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌తో పాటు నాయకులు నర్సింహ్మారెడ్డి, హరియా నాయక్, లక్ష్మికాంత్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, శేఖర్, సురేష్‌గౌడ్, భూపతిరెడ్డి, పర్వతాలుతో పాటు ఎల్కిచర్ల గ్రామం ఆటో యూనియన్ నాయకులు శివ, బాబు, మల్లారెడ్డితో పాటు మరో 30మంది యువకులు జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు.

## అక్రమంగా ఆవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**వెల్దండ, అక్టోబర్27 ప్రభాతవార్త:** అక్రమంగా ఆవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని దొంగ రోడ్డు కుప్పగండ్ల సమీపంలో హైదరాబాద్‌కు చెందిన షేక్ రసూల్, అతని యజమాని ఎండీ.అజీజ్‌లు కలిసి బొలెరో వాహనంలో అచ్చంపేట నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా 10 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నామని, అందులో ఒక ఆవు మృతి చెందినది. మిగతా ఆవులను పోషణ నిమిత్తం గురునానక్ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పెద్దపొర్లలో విస్తృత ప్రచారం

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు27 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలో బహుజన నినాదంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆవుల నరేందర్ ప్రచారం ప్రారంభించారు. ఉట్కూర్ మండలంలోని పెద్దపొర్లతో పాటు వివిధ గ్రామాలలో విస్తృతంగా తిరుగుతూ బహుజనుల రాజ్యాధికారం రావాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకం కావాలని వారు ప్రచారం చేస్తున్నారు. పెద్ద ఎత్తున యువత స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కొరకు స్థానికతనే లక్ష్యంగా చేసుకుని ఈ ఎన్నికల్లో మన ఓటు మనమే వేసుకుందామనే నినాదంతో వార విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా గత 30 సంవత్సరాల నుంచి స్థానికంగా ఒక సామాజిక వర్గం వారే మనను పరిపాలిస్తున్నారని అలాంటి వారిని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. గ్రామాలలో చాలావరకు కురువ సామాజిక వర్గం వారు పెద్ద ఎత్తున ఆయన వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు.



## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

-దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జైపాల్‌యాదవ్

**వెల్దండ, అక్టోబర్27 ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వెంట ప్రజలందరు నడువాలని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో దేవాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గోళి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్‌తో కలిసి వారు మాట్లాడుతూ సుభిక్షంగా ఉండాలంటే 3సారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకోవాలన్నారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ మరోసారి అధిష్టానం చేపట్టనున్నారని, కల్వకుర్తిలో మరోసారి గులాభిని ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, కవిత సరేందర్, పత్యానాయక్, భీరయ్య, గోరటి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, జైపాల్‌నాయక్, గోపాల్‌నాయక్, శేఖర్ ముదిరాజ్, బాలేమియా, భీమయ్యగౌడ్, రవిగౌడ్, జంగిలి యాదగిరి, ప్రభాకర్, కృపానందం, దేవేందర్, గజిని శ్రీను, తిర్మల్‌రావు, ప్రసాద్ తోపాటు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ప్రజా చైతన్యయాత్ర

-ప్రజా చైతన్యయాత్రకు అపూర్వ స్పందన


ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్27 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర కొనసాగుతోంది. శుక్రవారం బావాజీపల్లి, గుమ్మకొండ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా చైతన్యయాత్రకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో పర్యటించి ప్రతి గడప గడపకు పర్యటించి ప్రజల దగ్గంకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఏమి లేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలోనే చేసిన అభివృద్ధి ఉందని, గ్రామంలో ఏ ఒక్కరికి బీసీబంధు, దళితబంధు, మైనార్టీ బందు అందలేదన్నారు. ప్రభుత్వ పథకాలు ఎమ్మెల్యే బినామీలకు, వారి కార్యకర్తలకే వస్తున్నాయని, ప్రజలకు అందడం లేదని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, ఈ సారి సీఎం కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. రాబోవు కాలంలో రాష్ట్రంలో మరియు నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. అదే విధంగా ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాజేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలి

- చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లక్ష్మిపతిగౌడ్, అసిస్టెంట్ లీగలైడ్ కౌన్సిల్ నాగేశ్వరి


న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అడ్వకేట్ నాగేశ్వరి

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ కౌనినసల్ లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగలైడ్ కౌన్సిల్ నాగేశ్వరి అన్నారు. పట్టణంలోని పగిడిమర్రి గ్రామంలో జిల్లా కోర్టు ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లక్ష్మిపతిగౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎన్. నాగేశ్వరి, పారా లీగల్ వాలంటీర్స్ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మిపతి, ఎన్.నాగేశ్వరి మాట్లాడుతూ న్యాయసేవ సంస్థలలో ప్రజలకు వారి హక్కుల గురించి న్యాయ సంస్థల ద్వారా పరిష్కారాన్ని పొందడంపై న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగుచేసే విధానం, రైతు బంధు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, రైతు చట్టాలపై, ఎరువుల చట్టం, భూమిసాగు విధానం, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టం, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లిదండ్రుల నిర్వహణ ఆడది అబల కాదు ఆదిశక్తి, స్త్రీ, పురుష ఆధిక్యత, వరకట్న వేధింపులు, సకి సెంటర్, వోల్డీగే హోం వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది కృష్ణగౌడ్, పారా లీగల్ వాలంటీర్స్ కె. ఆశప్ప, బాలరాజ్, గ్రామ సర్పంచ్ మురళీధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది మహేష్, అరవింద్ రైతులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు


కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**అడ్డాకుల, అక్టోబరు 27 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో బిఆర్ఎస్, బిజెపి నుండి 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. కందూరు గ్రామంలో కారెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు గౌరిదేవిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డిసిసి అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు అవుతున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు అవుతున్న కందూరు గ్రామంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. గొల్ల కురుమ యాదవులకు డిడిలు కట్టించుకుని ఆరు నెలలు అవుతున్న గొర్రెల యూనిట్లు ఇవ్వలేదని దళితబంధు, మైనార్టీ బంధు, బిసి బంధు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారని ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై మండిపడ్డారు. డిసెంబర్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడుతుందని సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందిస్తుందని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి మహిళకు 2500 ల నగదు 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. రైతు లకు 2 లక్షల రుణమాఫీ రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తామని రైతుభరోసా పథకం ద్వారా రైతులకు ఎకరానికి పదిహేను వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు జగదీశ్వర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, గుడిబండ ఎంపిటిసి శకుంతలమ్మ, రాచాల సర్పంచ్‌తిరుపతయ్యయాదవ్, శ్రీనివాసులు, హేమ వర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆల


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**మూసాపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మామిళ్ల శ్రీనివాసులు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ముమ్మరంగా పోలీసుల తనిఖీలు


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

**ఉప్పునుంతల, అక్టోబరు27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలీస్‌శాఖ అధికారులు శుక్రవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల అచ్చంపేట ప్రధాన రహదారిలోని కట్లబండ సమీపంలో ఉప్పునుంతల ఎస్సై గురుస్వాములు ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి కల్వకుర్తి, ఉప్పునుంతల మీదుగా అచ్చంపేటకు వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎస్సై గురుస్వామితో పాటు చిరంజీవులు, వెంకటేష్, సిఆర్పీఎఫ్ బెటాలియన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎం గోదామును సందర్శించిన అదనపు కలెక్టర్


ఈవిఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు27 ప్రభాతవార్త:** త్వరలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల వినియోగానికై ఈవిఎంల భద్రతను కట్టుదిట్టం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శుక్రవారం మక్తల్ నియోజకవర్గంలో ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ పరిసర ప్రాంతాలలో భద్రత కట్టుదిట్టంగా ఉండాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు చేరవేయాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని అక్కడ ఉండే సిబ్బందికి ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలను అతిక్రమించకుండా వెంచర్లు ఏర్పాటు చేయాలి


వెంచర్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** వెంచర్లు ఏర్పాటు చేసుకునేవారు లే అవుట్ నిబంధనలను అతిక్రమించకుండా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం మక్తల్, నారాయణపేట పట్టణ పరిధిలోని లే అవుట్లను పరిశీలించారు. ఇటీవల దరఖాస్తు చేసుకున్న లే అవుట్ దరఖాస్తుల ప్రకారంగా ఏర్పాటు చేసుకున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. మక్తల్, నారాయణపేట పట్టణ పరిధిలోని లే అవుట్లను అధికారులు తరచూ సందర్శించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్



**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఎస్పీని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయశ్రీధర్ శుక్రవారం కలిశారు. స్పెషల్ కోర్టు ఫర్ పోక్సో కోర్టుకు నియమితులైన సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కేసుల విషయంపై కూలంకశంగా చర్చించినట్లు వారు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**బిజినేపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త:** పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలస్వామి, యాదవరెడ్డి, రవిందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



**ధరూర్, అక్టోబరు27 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైల్వేట్రాక్ పక్క నున్న కాలువలో అల్వాలపాడు గ్రామానికి చెందిన హన్మంతు ప్రమాద వశాత్తు కాలువలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న గద్వాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సంఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బండ్ల లక్ష్మిదేవి, గంజిపేట శంకరన్న, మధుసూదన్‌బాబు, నల్లారెడ్డి, లత్తిపురం, వెంకట్రామిరెడ్డి, ఆనంద్‌గౌడ్, దినేష్ పాల్గొన్నారు.

## దర్గాలో నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం ప్రార్థనలు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్27, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని స్థానిక నల్లచెరువు ట్యాంక్ బండ్ దగ్గర నూతనంగా నిర్మించిన మహబూబ్ సాని దర్గాలో మహమ్మద్ ఖాజా ఆధ్వర్యంలో గ్యారీమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్, భారాసా జిల్లా అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్ పాల్గొని నిరంజన్ రెడ్డి గెలుపు కోసం ప్రార్థనలు చేశారు. నిరంజన్‌రెడ్డి లక్ష మెజార్టీతో గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్ను మియా, నాగవరం నరేష్, పుట్టపాకల మహేష్, నీలస్వామి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి

**- మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానానికి కేటాయించిన పార్టీ అధిష్టానం**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ఎట్టకేలకు బీజేపీ అధిష్టానం మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానాన్ని ఫైనల్ చేసింది, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున ్రెడ్డికి కేటాయిస్తూ నిర్ణయించింది. ఆమేరకు శుక్రవారం సాయంత్రం అధికా రిక ప్రకటన వెలువడడంతో పార్టీ శ్రేణులు మహబూబ్‌నగర్‌లో సంబురాలు చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జితేందర్‌రెడ్డి స్వగృహం లో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో సంబురాలు చేపట్టారు.



విద్యార్హత : బీఈ(సీఎస్ఈ), ఎంబీఏ

**రాజకీయ జీవితం:** ఇప్పటివరకు ఎలాంటి పదవులు చేపట్టకపోయిన గత పదేండ్లుగా మహబూబ్‌నగర్ జిల్లాలో రాజకీయాల్లో కీలక సమావేశాల్లో పాల్గొంటూ యాక్టివ్‌గా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజులుగా మిథు న్‌రెడ్డికి షాద్‌నగర్ అసెంబ్లీ టికెట్ కేటాయిస్తారని చర్చలు జరుగగా ఎట్టకేల కు మహబూబ్‌నగర్ టికెట్ కేటాయిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకు న్నది. ఇదిలా ఉండగా మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డికి మహబూబ్‌నగర్ టికెట్ కేటాయించగా ఆయన తన కుమారుడికి అడిగినట్లు సమాచారం. ఈ క్రమంలో మిథున్‌రెడ్డికే టికెట్ కేటాయించారు.

- 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మిథున్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారు. చేవెళ్ల అసెంబ్లీ కో ఆర్డినేటర్‌గా పని చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో, మునుగోడుతోపాటు జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడంలో తనవంతుగా ముఖ్యభూమిక పోషించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోకౌన్సి లర్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల క్యాంపెయిన్‌లో యాక్టివ్‌గా వ్యవహరించారు. ప్రజాసంగ్రామ యాత్రలో ప్రచారాతల ప్రభందక్‌గా 5దశల్లో పాల్గొన్నారు. ఖమ్మంలో జరిగిన బీజేపీ జాతీయ కార్యనిర్వాహక సమావేశంలోనూ స్టేజీ ఇన్‌చార్జిగా వ్యవహారాలు చూసుకున్నారు.

-కరోనా సమయంలో మహబూబ్‌నగర్ ప్రజలకు మాస్కులు, శాని టైజర్లతోపాటు దవాఖానకు ఆక్సి జన్ సిలిండర్లు అందజేశారు.

-ప్రజా గోస బీజేపీ భరోసా పేరుతో నిర్వహించిన సమావేశాల్లో కార్నర్ మీటింగ్స్‌లో క్యాంపెయిన్ నిర్వహించారు.

**మీకు సేవ చేసేందుకే వస్తున్నా..** మహబూబ్‌నగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్నాని బీజేపీ అభ్యర్థిగా మిథు న్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లోని పద్మావతి కాలనీలోని వారి సొంత నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిథున్‌రెడ్డికి అవకాశం కల్పించినందుకుగానూ పార్టీ అధిష్టానానికి అమిత్‌షా, కిషన్‌రెడ్డి, డీకేఅరుణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ యువతనకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తుందన్నారు. జితేందర్‌రెడ్డి ఎంపీగా ఉన్ననాటి నుంచి గత 20ఏండ్లుగా రాజకయాలతో,మహబూబ్‌నగర్ నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి, అరాచక పాలనపై పోరాడుతానని తనకు అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంజయ్య, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, మీడియా సెల్ కన్వీనర్ సతీష్‌కుమార్,సుబ్రహ్మణ్యం,సంతోష్,తిరుపతిరెడ్డి,నారాయణ యాదవ్,రాజుగౌడ్,శ్రీధర్,విజయ్‌కుమార్,దుర్గాప్రసాద్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంచి చేసిన ప్రభుత్వాన్ని గుర్తించండి

- పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి బతుకులే..
- రాజాపూర్ మండలంలో ఎన్నికల శంఖారావం పూరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు27 ప్రభాతవార్త:** గత తొమ్మిదిన్నర ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి మంచి చేసిన ప్రభుత్వానికే మద్దతుగా నిలవాలని మళ్లీ కారు గుర్తుకే ఓటువేసి అఖండ మెజార్టీతో తనను గెలిపించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అశేష జనవాహిని మధ్య కార్యకర్తల సందడితో ప్రచారం కొనసాగింది. ముందుగా పలుగుమీది తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని పలువురు ఆడబిడ్డలను ఆప్యాయంగా పలకరించి వారితో సంక్షేమ పథకాల అమలు తీరును చర్చించారు.వారు ప్రతిరోజు త్రాగునీరు వస్తున్నాయని, కరెంటు ఉంటుందని ఎమ్మెల్యేకు తెలిపారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా తండాలో కొన్ని ఇండ్లు మంజూరు చేశామని ఎన్నికల అయిపోగానే ఇండ్లు మొదలు పెట్టుకుందామని అన్నారు. అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతూ రైతుబంధు పథకాన్ని ఆపాలని నీచ రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతు ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతునిస్తూ కారు గుర్తుకు ఓటువేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపిటిసి చించోడ్ అభిమన్యురెడ్డి, ముడా డైరెక్టర్ శ్రీశైలం యాదవ్, డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, రాజాపూర్ పార్టీ మండల అధ్యక్షుడు నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవరకద్ర బరిలో జీఎంఆర్



**భూత్పూర్,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** దేవరకద్ర అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షుడు,హైకోర్టు న్యాయవాది జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది.గత కొంతకాలంగా తర్జనభర్జనగా ఉన్న ఈ స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థిగా జీఎంఆర్‌ను ప్రకటించింది.కాంగ్రెస్ నుంచి ఇదే స్థానం నుంచి పార్టీ సీనియర్ నాయకుడు బీసీ సామాజిక వర్గంకు చెందిన కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ప్రధానంగా పోటీ పడుతుండగా ఎట్టకేలకు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ జీఎంఆర్ వైపే మొగ్గుచూపింది.ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి ప్రధానంగా ఇరువురు(కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్,జి మధుసూధన్‌రెడ్డి) పోటీ పడగా కాంగ్రెస్ అధిష్టానం జీఎంఆర్‌కు ఈస్థానాన్ని కేటాయించింది.దేవరకద్ర అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి విషయంలోదీంతో గతకొంత కాలంగా నెలకొన్న సంగ్దిద్ధం, ఉత్కంఠకు తెరదించుతూ కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ జీఎంఆర్‌కే సీటును కేటాయించింది.టికెట్ రాకముందు నుంచే జీఎంఆర్ దేవరకద్ర నియోజకవర్గంలో పరోక్షంగా గత నెల రోజుల నుంచి ఎన్నికల ప్రచారం చేపట్టారు.జీఎంఆర్ సొంతూరు దేవరకద్ర నియోజకవర్గంలో ఉండడంతో మొదట్నుంచి తన అభ్యర్థిత్వాన్ని రాష్ట్ర అధిష్టానం మందు ముఖ్యంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో పలుమార్లు చర్చించినట్లు తెలుస్తోంది.శుక్రవారం రాత్రి జీఎంఆర్ పేరును కాంగ్రెస్ తన రెండో జాబితా(లిస్టు)లో ఖరారు చేయడంతో జీఎంఆర్ ఆనుచరులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతిస్తూ భూత్పూర్ పట్టణ కేంద్రంలో బాణా సంచాలు పేల్చి తన ఆనందాల్ని వ్యక్తం చేశారు.జీఎంఆర్ గెలుపు కోసం శ్రమిస్తామని చెబుతున్నారు.కాంగ్రెస్ అధిష్టానం జీఎంఆర్ టికెట్ కేటాయించడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి,పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,సీనియర్ నాయకులు గోవర్ధన్‌గౌడ్,సంజీవరెడ్డి,హరియా నాయక్,మొహ్మద్ సాధిక్,అబుబాకర్ సిద్ధిఖీ,అన్వర్‌పాష,మంగళి వెంకట్‌నారాయణ,తిరుపతిరెడ్డి,నర్సింహులు,కొండన్న,లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు జీఎంఆర్ అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు.కాంగ్రెస్ అభ్యర్థిగా జీఎంఆర్‌ను కాంగ్రెస్ ప్రకటించడంతో దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరం కానున్నాయని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# అలంపూర్ బిఆర్ఎస్ టికెట్ బీఫామ్ మనకే వస్తుంది

- ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్ని తెలుసు
- ఎవరు అధైర్యపడవద్దు
- త్వరలో బీఫామ్ అందుకోబోతున్నాము
- ఎర్రవల్లిలో ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే అబ్రహాం వెల్లడి



సమావేశంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**ఇటిక్యాల, అక్టోబరు27 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ టికెట్ బీఫామ్‌పై గత 15 రోజులుగా కొనసాగుతున్న సందిగ్ధతకు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ఫుల్‌స్టాప్ పెట్టారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అలంపూర్ నియోజకవర్గ ప్రజల ఆలోచనకు అనుగుణంగా టిఆర్ఎస్ టికెట్ బీఫామ్ టికెట్ మూడు,నాలుగు రోజుల్లో టికెట్ వస్తుందని నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం వెల్లడించారు. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ అలంపూర్ నియోజకవర్గం నుండి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అబ్రహాం పేరు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. అక్టోబరు నెల మొదటి వారంలో పేర్లు ప్రకటించిన వారికి బీఫాంలు అందజేస్తుండగా అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించిన టికెట్ పెండింగ్‌లో ఉండడంతో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు అబ్రహాంకు టికెట్ రాదేమో అని ఆందోళన చెందుతుండగా ఇటీవల వారంరోజుల నుండి నియోజకవర్గంలో అన్ని మండలాలలో ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేసి అలంపూర్ నుండి బిఆర్ఎస్ పార్టీ బిఫాం టికెట్ మనకే వస్తుందని వివరిస్తూ నాయకులకు ఎమ్మెల్యే అబ్రహాం భరోసా కల్పిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే అబ్రహాం పాల్గొని వారికి భరోసా కల్పించారు. సొంత కుటుంబంలోనే మనస్పర్ధలు ఉంటాయని పార్టీలో కూడా కొందరికి అవి ఉంటాయని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్ని తెలుసని పార్టీ ప్రయోజనాల దృష్ట్యా పార్టీ ఆదేశానుసారం నడుచుకోవాలని మరో మూడు నాలుగు రోజుల్లో మనకే వస్తుందని అధైర్య పడకుండా ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాయ మాటలకు ఎవరు వెళ్లవద్దని అందరు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అలంపూర్ నియోజకవర్గంలో నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న స్వాతంత్రం వచ్చిన నాటి నుండి తాను ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలోనే అలంపూర్ అభివృద్ధి కొరకు తాను పని చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం,రోడ్లు, రైతులకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాలు, పార్టీ పరంగా కొనసాగే అనేక రకాల సంక్షేమ పథకాలు కుటుంబానికి అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రెండు నెలల క్రితమే అలంపూర్ నుండి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ముఖ్యమంత్రి కెసిఆర్ తన పేరును ప్రకటించారని ప్రకటించిన పేరును ఎవరు మార్చలేరని ముఖ్యమంత్రి కెసిఆర్‌పై తనకు నమ్మకం ఉందన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం పని చేశానని ప్రజల ఆశీస్సులు తనకే ఉన్నాయని మూడవసారి తెలంగాణలో రాబోయేది ముఖ్యమంత్రి కెసిఆర్‌ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు.అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ బిఫాం టికెట్‌పై సందిగ్ధత నెలకొనడంతో సోషల్ మీడియాలో తనకు కాంగ్రెస్ పార్టీ ఎంపి టికెట్ ఇస్తుందని పార్టీకి వెళ్తున్నారని వస్తున్న అలాంటి వార్తలను ఎవరు నమ్మవద్దన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ఆరోపణలను అలంపూర్ ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. అందరం కలిసి పార్టీకి విధేయతగా పని చేయాలని బిఆర్ఎస్ బీఫామ్ టికెట్‌పై మరో రెండు మూడు రోజుల్లో పరిష్కారం చేసినందుకు పార్టీ నిర్ణయం తీసుకుందని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువ నాయకుడు డా. అజయ్, రవి, మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు జయచంద్రరెడ్డి, తిరుపతిరెడ్డి, గుమ్మ గోవర్ధన్, నీలి శ్రీనివాసులు, కృష్ణసాగర్, లోకారెడ్డి, రాగన్న, చంద్రగౌడ్, వెంకటేష్‌గౌడ్, శివుడు, సుంకన్న, సూరి, ప్రభుదాసు ఆ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస మౌళిక వసతులు ఉండాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస మౌళిక వసతులు ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.శుక్రవారం ఉదయం వనపర్తి నియోజకవర్గంలోనీ వనపర్తి,గోపాల్ పేట,రేవల్లి,ఏదుల మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌళిక వసతులను పరిశీలించారు.ఉదయం వనపర్తి పట్టణంలోని బాలికల పాఠశాల, హరిజనవాడ ఉన్నత పాఠశాల,తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాల,గోపాల్ పేట జడ్పి హై స్కూల్,బుద్దారం ప్రాథమిక, ఉన్నత పాఠశాల,పోలికేపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,తల్పునూర్ జడ్పి హైస్కూల్,రేవెల్లి జడ్పి హై స్కూల్,ఏదుల ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన ర్యాంపులు,తాగు నీటి వసతి,మరుగుదొడ్లు,విద్యుత్ తదితర ఏర్పాట్లు చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లాలో ఎక్కడైనా ఏవైనా సౌకర్యాలు లేకుండా తక్షణమే ఏర్పాట్లు చేసుకోవాలని తహశీల్దార్ లను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలను సందేశినప్పుడు పాఠశాలల్లోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.బుద్దారం చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న స్టాటిస్టికల్ సర్విలియన్స్ బృందం తో మాట్లాడారు.నిర్వహిస్తున్న విధుల పైఆరా తీశారు.వనపర్తి తహశీల్దార్ యాదగిరి,గోపాల్ పేట తహశీల్దార్ శ్రీనివాసులు,రేవల్లి తహశీల్దార్ లక్ష్మీ దేవి, ఎంఈఓలు,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



బడి ఈడు పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

## బడి ఈడు పిల్లలు ఒడిలో చదువుకోవాలి

**బయట పనులు చేయిస్తే చర్యలు : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలు బడిలో చదువుకోవాలని బయట పనులు చేయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు.శుక్రవారం కలెక్టర్ వనపర్తి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తుండగ బుద్దారం,పొలికేపాడు మార్గ మధ్యలో ఇద్దరు బడి ఈడు పిల్లలు పత్తి చేలల్లో పనిచేస్తుండగా కలెక్టర్ దృష్టిలో పడ్డారు.వెంటనే కారు ఆపి పిల్లలు వారి తల్లి దండ్రులను పిలిపించి పాఠశాలకు పడ్డారు.వెంటనే కారు ఆపి పిల్లలు వారి తల్లిదండ్రులను పిలిపించి పాఠశాలకు వెళ్లకుండా ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు.నిన్ననే పాఠశాల తెరిచారనీ పొలంలో కాస్త అత్యవసర పని ఉంటే పిలిపించుకున్నమని పిల్లల తల్లిదండ్రులు సమాధానం ఇచ్చారు.స్పందించిన కలెక్టర్ ఎలాంటి పని ఉన్నా పాఠశాలకు వెళ్లకుండా పిల్లలు బయట ఉండటం మంచిదికాదని,ఇలాంటిదే పునరావృతం అయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసి క్రమం తప్పకుండా రేపటి నుండి చేసుకోడానికి వెళ్ళాలని సూచించారు.

# రాజరిక పాలనకు చరమగీతం పాడుదాం!

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి**



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్27 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగు పడిందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని తాళ్లగుట్టతాండ, గుద్ద గుండుతాండా, పడమటితాండ, సంఘాయిపల్లి తాండాలకు చెందిన గిరిజన సోదరులు ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న 35 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ రైతుబంధు పథకాన్ని ఆపాలని చూస్తుంది

- కేంద్ర ఎన్నికల సంఘానికి పథకాలు నిలుపుదల చేయాలని ఫిర్యాదు చేయడం హేయమైన చర్య : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రైతులకు అందిస్తున్న రైతు బంధు, దళితబంధు పథకాలను ఆపాలని చూస్తుందని, ప్రభుత్వ పథకాలు నిలుపాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 విడుతలుగా రాష్ట్రంలో రైతులకు రైతు బంధు డబ్బులను అందిస్తున్నామని, ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకొని రైతులకు అందించే రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందన్నారు. దగా పడ్డ రైతాంగానికి సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని, పెండింగ్‌లో ఎన్నో ఏళ్ల ప్రాజెక్టులను చిత్తశుద్ధితో పూర్తి చేశారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఇవ్వాలంటే గుర్రాలతో తొక్కించిన విషయాన్ని ప్రజలు మరువలేదని, కాంగ్రెస్ పార్టీని నమ్మి కర్ణాటకలో అధికారమిస్తే రైతులను మరోసారి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కర్ణాటకలో జరుగుతున్న సంఘటనలను చూసి తెలంగాణ రైతులు, ప్రజలు మేల్కొవాలని, కాంగ్రెస్ పార్టీ చెప్పే మోసపూరిత మాటలను నమ్మి ఆగం కావద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు గెలుస్తామని పగటి కలలు కంటున్నారని, రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఓడించారు, అతను సీఎం కేసీఆర్‌పై పోటీ చేసే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఒక దఫా ప్రచారం ముగిసిందని, మరో దఫా ప్రచారం చేపడుతున్నానని, ఎమ్మెల్యే గెలిచాక ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో మెడికల్ కళాశాల సాధించానని, గెలిచాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం, ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ బైకాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.

## లక్ష్మారెడ్డికి లక్ష మెజార్టీ అందిస్తాం : కోట్ల ప్రశాంత్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** జడ్చర్ల బీఆర్ఎస్ అభ్యర్థికి మా లక్ష్మారెడ్డిని లక్ష మెజార్టీతో హ్యాట్రిక్ అందిస్తామని జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారులో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గత తొమ్మిదిన్నరేండ్లలో చేపట్టిన అభివృద్ధి, ఫలాలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంచారు. గతంలో జడ్చర్లలో కనీసం తాగునీళ్లు కూడా సక్రమంగా అందేవి కాదని, మహిళలు నానా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. నేడు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లా ద్వారా శుద్ధజలం అందుతుందన్నారు. 24వ వార్డులోనూ 90 శాతం డ్రైనేజీ సీసీ రోడ్లు , నల్లాలు చేపట్టామని అర్హులకు ప్రతి ఒక్కరికీ పథకాలు అమలు చేశామన్నారు. రైతుబధు,రైతుభీమాతో, ఎరువులు, నిరంతర విద్యుత్‌తో అన్నదాతలను సర్కారు కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. అన్ని వర్గాలకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్, పింఛన్లు, గురుకులాలు, దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధు అందజేస్తూ సంక్షేమ సర్కారుగా దేశంలోనేనెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ ముందుకు సాగుతుందన్నారు. జడ్చర్లలో లక్ష్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సూర్యప్రకాశ్‌రెడ్డి,రమేశ్‌గౌడ్, వెంకటేశ్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్కంఠకు తెర

- కాంగ్రెస్ రెండో జాబితా విడుదల
- జడ్చర్ల అనిరుధ్‌రెడ్డి, దేవరకద్ర జిఎంఆర్ టికెట్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు అసెంబ్లీ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. మొదటి జాబితాలో ఇబ్బందులు లేని కాంట్రవర్సీ లేని నియోజకవర్గ అభ్యర్థులను ఖరారు చేయగా కొన్ని చోట్ల ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ఉండడం ఒక నియోజకవర్గానికి మరో నియోజకవర్గానికి సంబంధం ఉండడంతో జాబితా కాస్త ఆలస్యమైనట్లు తెలిసింది. మొదటి లిస్టు విడుదల చేసిన 12రోజుల తర్వాత అభ్యర్థులను ఖరారు చేసింది, మొత్తం రాష్ట్రంలో 45మంది అభ్యర్థులను ప్రకటించగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఖారుర య్యారు.అయితే గురువారమే అభ్యర్థుల జాబితా ఫైనల్ అవుతుందని చర్చలు జరిగినప్పటికీ సుదీర్ఘ విరామం తర్వాత శుక్రవారం సాయంత్రం జాబితాను విడుదల చేశారు.

| నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|
| నారాయణపేట | డాక్టర్ పర్ణిక చిట్టెంరెడ్డి |
| మహబూబ్‌నగర్ | ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి |
| దేవరకద్ర | జి మధుసూదన్‌రెడ్డి |
| జడ్చర్ల | జనంపల్లి అనిరుధ్‌రెడ్డి |
| మక్తల్ | వాకిటి శ్రీహరి |
| వనపర్తి | జి చిన్నారెడ్డి |

**జడ్చర్లలో వీడిన సందిగ్ధం:** జడ్చర్ల నియోజకవర్గంలో చాలా రోజులుగా కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి అని ప్రచారం జరిగినప్పటికీ గత రెండు వారాలుగా పార్టీలో కోల్డ్ వార్‌నడిచింది. ఎర్రశేఖర్‌కే టికెట్ కేటాయించాలంటూ ఆయన వర్గీయులు పట్టుబట్టారు. పార్టీ పెద్దలను కూడా పలు సందర్భాల్లో నిలదీసిన సంఘటనలు ఉన్నాయి. ఈక్రమంలో ఎర్రశేఖర్‌కు కేటాయిస్తారా..అనిరుధ్‌రెడ్డికి కేటాయిస్తారా అనే డైలామా పార్టీ శ్రేణులతోపాటు ప్రజల్లోనూ నెలకొన్నది. ఎట్టకేలకు శుక్రవారం అభ్యర్థులను ఖరారు చేయడంతో అనిరుధ్‌రెడ్డి వర్గం పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. పట్టణంలో యువకులు ర్యాలీ నిర్వహించారు.ఇదిలా ఉండగాఎర్రశేఖర్‌కు నారాయణపేట సీటు కేటాయిస్తారని పట్టణంలో పెద్దఎత్తున ప్రచారం జరిగినా అక్కడ కూడా సీటుకేటాయించకపోవడంతో ఎర్రశేఖర్‌వర్గీయులు నిరాశలో ఉన్నారు.

## వాసవీక్లబ్ అడిట్ కమిషనర్ సుమితకు ఘన సన్మానం

**కల్వకుర్తి, అక్టోబర్27 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కల్వ హరికృష్ణలు మహబూబ్ నగర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వాసవీక్లబ్ అడిట్ కమి షనర్ సుమితను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి బిల్లకంటి రవికుమార్, ప్రాక్టిషనర్ పి.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

